

రోడ్ షోకు హాజరైన జనం

### భద్రాచలానికి వరాలు..

ఎన్నికల్లో గెలిస్తే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఓ కోల్డ్‌స్టోరేజీ నిర్మిస్తామన్నారు. వెంకటాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్లలో డిగ్రీ కళాశాల తీసుకొస్తామన్నారు. భద్రాచలం పట్టణాన్ని మూడు గ్రామాలుగా చేయడంపై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉందన్న సమాచారం ప్రభుత్వానికి ఉందని, తమ ప్రభుత్వం భేషజాలకు పోయేది కాదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు భద్రాచలాన్ని ఒక్క గ్రామ పంచాయతీగా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. లేదా మూడు పంచాయతీలు కావాలంటే, మూడింటిని ఉంచుతామని స్పష్టం చేశారు. తెల్లం వెంకట్రావును గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

# మా కుటుంబాన్ని మించిన రామభక్తులెవరు ?

- నా పేరులోనే రాముడున్నాడు..
- అధికారంలోకి రాగానే యాదాద్రి తరహాలో భద్రాద్రి ఆలయ అభివృద్ధి
- భద్రాచలానికి వరద ముప్పును శాశ్వత ప్రాతిపదికన నివారిస్తాం
- భద్రాచలం రోడ్‌షోలో బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్



భద్రాచలం పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన అభ్యర్థి వెంకట్రావు

ఖమ్మం, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): తమ కుటుంబం కంటే గొప్ప రామభక్తులు రాష్ట్రంలో ఎవరూ లేరని, తన పేరులోనే రాముడు ఉన్నాడని బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. భద్రాచలం, ఇల్లెందు, అశ్వారావుపేట, కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థులు తెల్లం వెంకట్రావు, బానోత్ హరిప్రియ, మెచ్చా నాగేశ్వర్‌రావు, వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఆదివారం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొన్నారు. తొలుత భద్రాచలం పట్టణంలో రోడ్ షో నిర్వహించి ప్రధాన సెంటర్‌లో మాట్లాడారు. భద్రాచలంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అపారమైన ప్రేమ, సీతారాములపై భక్తి ఉన్నదని స్పష్టం చేశారు. ఈ కారణంతోనే కొత్తగూడెం జిల్లాకు భద్రాద్రిగా నామకరణం చేశారని గుర్తుచేశారు. తమ పార్టీ మళ్లీ అధికారంలోకి రాగానే యాదాద్రి తరహాలో భద్రాద్రి ఆలయాన్ని సకల హంగులతో తీర్చిదిద్దుతామన్నారు. భద్రాచలం వాసులకు గోదావరి వరద ముప్పు తప్పించేందుకు కరకట్ట నిర్మిస్తామన్నారు. ఇక్కడ ప్రజల ప్రతి సమస్య తనకు తెలుసునన్నారు. భద్రాద్రి రాముడిపై తమ కుటుంబానికి అపార విశ్వాసం ఉందని, ఆయన ఆశీస్సులు తమ పార్టీకి ఉంటాయన్నారు. కొందరు పనిగట్టుకుని మరీ భద్రాచలంపై తమ ప్రభుత్వానికి చిన్నచూపు ఉందని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలవకపోయినా అభివృద్ధి విషయంలో రాజీ పడలేదన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### 16 వేల మందికి పోడు పట్టాలు..

భద్రాచలం నియోజకవర్గంలో 16వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. గిరిజనేతరులకూ పోడు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోకాలడ్డుతుందని ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ఎన్నికల్లో ఓడించి సాగనంపితేనే గిరిజనేతరులకు పోడు పట్టాల పంపిణీ సాధ్యమవుతుందన్నా రు. సీతమ్మసాగర్ పనులు సాగకపోవడానికి కారణం, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, కాంగ్రెస్ నేతలే కారణమని నిప్పులు చెరిగారు. వారు కేసులు వేయడంతోనే ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగడం లేదన్నారు. దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ ప్రజల బతుకులను మార్చలేదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఎలాంటి మేలూ చేయదన్నారు. ప్రజలు వాళ్ల మాటలు నమ్మితే మోసపోవడం ఖాయమన్నారు. ఇప్పటికే కాంగ్రెసోళ్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డబ్బు సంచులతో తిరుగుతున్నారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్ షోలో మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు.

# నేడు స్టేషన్‌ఘన్‌పూర్‌కు 'ప్రగతి ప్రదాత'



శివారెడ్డిపలిలో హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

జనగామ, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు రానున్నారు. అధినేత సభను విజయవంతం చేసేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు ఇప్పటికే సన్నాహక సమావేశాలు నిర్వహించి భారీగా జన సమీకరణకు దిశానిర్దేశం చేశాయి. శివారెడ్డిపల్లి శివారులోని మైదానంలో జరిగే భారీ ఎన్నికల బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది. సోమవారం కేసీఆర్ రాకను పురస్కరించుకొని సభా పరిసరాలు సర్వాంగ సుందరంగా, గులాబీమయంగా మారింది. కేసీఆర్ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో నేరుగా 12.30 గంటలకు సభా స్థలికి చేరుకొని ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతారు. ఎన్నికల ప్రచారం దగ్గర పడుతున్న తరుణంలో జరిగే సభ రాజకీయ ప్రాధాన్యం నెలకొనే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అవాంఛనీయ సంఘటలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

**చరిత్రలో నిలిచిపోయేలా బహిరంగ సభ..**

రాఘవపూర్-నష్కల్ గ్రామాల శివారులోని 50 ఎకరాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ చరిత్రలో నిలిచిపోయేలా సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జర్మనీ స్ట్రక్షర్ షామియానాలు, వేలాది మంది కూర్చునేందుకు వీలుగా కుర్చీలు, లక్షలాది మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లు, అంబులెన్స్‌లు, వైద్య బృందాలు, వాహన పార్కింగ్ వంటి అన్ని ఏర్పాట్లు చేశారు. హెలిప్యాడ్ నుంచి సభా స్థలికి 5 నిమిషాల్లో చేరుకొని తిరిగి వెళ్లిపోయేలా హెలిప్యాడ్ నిర్మించారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ పాల్గొనే సభా వేదిక, హెలిప్యాడ్ వంటి ఏర్పాట్లను బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి పరిశీలించారు. బందోబస్తు సహా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు, వీవీఐపీ, వీఐపీల వాహన పార్కింగ్ వంటి అంశాలపై జిల్లా పోలీసు అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**ప్రజా ఆశీర్వాద సభకు లక్ష మంది**

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని శివారెడ్డిపల్లి వద్ద నేడు సీఎం కేసీఆర్ నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా లక్షమంది తరలి వస్తారని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం బహిరంగ సభ ఏర్పాట్లు, హెలిపాడ్ స్థలాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆయన పలు సూచనలిచ్చారు.

# బీఎల్‌వోలతో ఓటర్ స్లిప్‌ల పంపిణీ

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 19: భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వో) ద్వారా ఓటర్ సమాచార చిట్టీల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని అన్ని వార్డులతో పాటు, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని బీఎల్‌వోలకు ఓటర్ సమాచార చిట్టీలు అందజేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్‌కు ముందుగానే ప్రతి ఓటరుకు సంబంధించిన ఓటరు స్లిప్‌లు అందజేస్తామని తెలిపారు. ప్రతి పోల్ స్లిప్‌పై భారత ఎన్నికల సంఘం బార్ కోడ్ ముద్రించి ఉంటుందని, దాన్ని స్కాన్ చేస్తే పోలింగ్ కేంద్రం పూర్తి వివరాలు కనిపిస్తాయన్నారు. భూపాలపల్లి శాసనసభ నియోజకవర్గంలోని మొత్తం 317 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇప్పటి వరకు 2,73,633 స్లిప్పులకు 1,55,426 స్లిప్పులు పంపిణీ చేశామని, రెండు, మూడు రోజుల్లో మిగిలినవి కూడా పంపిణీ చేసేలా ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. ఈ చిట్టీతో పాటు ఎన్నికల సంఘం సూచించిన 15 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని తీసుకుని ఓటర్లు ఈ నెల 30న ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల్లోపు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**REAL ESTATE**



★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316683

**CHANGE OF NAME**

★ I, LAXMI MADIREDDY, R/o. H No. 6-3-131, BRAHMIN WADA, HANUMAKONDA-506001, T.S. Changed My Name As LAKSHMI MADIREDDY W/o. SAMMIREDDY MADIREDDY
NT-313016

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565